# SRI VENKATESWARA UNIVERSITY:: TIRUPATI

**Model Syllabus for 4-Year UG Honours in B.A. (Special Telugu) as Major in consonance with Curriculum framework w.e.f. AY 2025-26**

**COURSE STRUCTURE (for Semester I to VI)**

| Year | Semester | Course | Title of the Course | No. of Hrs /Week | No. of Credits |
|---|---|---|---|---|---|
| I | I | 1 | ప్రాచీన కవితా పరిచయం | 4 | 4 |
| | | 2 | ఆధునిక కవితా పరిచయం | 4 | 4 |
| | II | 3 | ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర | 4 | 4 |
| | | 4 | ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర | 4 | 4 |
| II | III | 5 | ప్రాచీన కావ్యం | 4 | 4 |
| | | 6 | ఆధునిక కావ్యం | 4 | 4 |
| | | 7 | ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ | 4 | 4 |
| | IV | 8 | బాలవ్యాకరణం | 4 | 4 |
| | | 9 | జానపద విజ్ఞానం | 4 | 4 |
| | | 10 | మాధ్యమాలకు రచన | 4 | 4 |
| III | V | 11 | తెలుగుభాషా చరిత్ర | 4 | 4 |
| | | | | | |
| | | 12 A | తెలుగు భాషాస్వరూపం | 4 | 4 |
| | | OR | | | |
| | | 12 B | తెలుగుబోధన పద్ధతులు | 4 | 4 |
| | | | | | |
| | | 13 A | అనువాద రచన | 4 | 4 |
| | | OR | | | |
| | | 13 B | తెలుగు రచనా రీతులు | 4 | 4 |
| | | | | | |
| | VI | 14 A | తెలుగు నాటకం | 4 | 4 |

BOS Chairman
Dept. of Telugu
S.V. University
Tirupati.

Scanned with OKEN Scanner

| Year | Semester | Course | Title of the Course | No. of Hrs /Week | No. of Credits |
|---|---|---|---|---|---|
| | | OR | | | |
| | | 14 B | తెలుగులో బాలసాహిత్యం | 4 | 4 |
| | | | | | |
| | | 15 A | ఆధునిక కవితా ప్రక్రియలు | 4 | 4 |
| | | OR | | | |
| | | 15 B | ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి | 4 | 4 |

ఐదు, ఆరు సెమిస్టర్లలోని తెలుగు మేజర్ కు సంబంధించి, పైన పట్టికలో సూచించిన నాలుగు జతల పాఠ్యాంశాల్లో (12,13,14,15), విద్యార్థులు నాలుగు పేపర్లను ఎంపిక చేసుకొని చదవవలసి వుంటుంది. మేజర్ లో విద్యార్థులు మేజర్ ఎలక్టివ్ జతలలోని A, B పేపర్లలో ఎదో ఒక శ్రేణిని మాత్రమే ఎంపిక చేసుకోవాలి. ఉదాహరణకు 12 A ఎంపిక చేసుకున్న విద్యార్థులు 13A, 14A & 15A పేపర్లను మాత్రమే చదవవలసి ఉంటుంది. అలాగే 12 B ఎంపిక చేసుకున్న విద్యార్థులు 13 B, 14B & 15 B పేపర్లను మాత్రమే చదవవలసి ఉంటుందని గమనించాలి.

BOS Chairman
Dept. of Telugu
S.V. University
Tirupati.

Scanned with OKEN Scanner

**SEMESTER-II**

**COURSE 3: ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర**

| **Theory** | **Credits: 4** | **4 hrs/week** |
|---|---|---|

<u>అభ్యసన లక్ష్యాలు</u>

1. తెలుగువారి చరిత్రకు తెలుగు సాహిత్యచరిత్రకు ఉన్న సంబంధం తెలియజేయడం

తెలుగు సాహిత్య క్రమపరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పెంపొందించడం

తెలుగులో ఉన్న రెండు సాహిత్య సంప్రదాయాలైన మౌఖిక, లిఖిత రూపాలను గుర్తింప జేయడం

2. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేయించడం

నన్నయ మహాభారత రచన, నన్నయ కవితారీతులు, నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని తెలియ జేయడం

3. సృజనాత్మక పద్య సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థుల్లో సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని, విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పెంపొందింపజేయడం

4. ఆయా శాస్త్రాలో కృషిచేసే వారికి ఆ రంగంలో విషయజ్ఞానం ఎలా అవసరమో తెలుగు సాహిత్యంలో కృషి చేసే వారికి తెలుగులో పాండిత్యం అవసరం కనుక ప్రబంధ ప్రక్రియను పరిచయం చేయడం

5. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం, రఘునాథనాయకుని సాహిత్య పోషణతో పాటు ఆ యుగ సాహిత్యాన్ని పరిచయం చేయడం ద్వారా కావ్యాల పట్ల అభిరుచిని పెంచడం

<u>ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర - పాఠ్యప్రణాళిక</u>

**యూనిట్-1 : ప్రాఙ్నన్నయ యుగం**

1. వాఙ్మయం-సారస్వతం-సాహిత్యం
2. సాహిత్య అధ్యయన పద్ధతులు
3. సాహిత్య చరిత్ర-యుగ విభజన, 'చరిత్ర-సంస్కృతి-సమాజం-సాహిత్యం' సంబంధాలు
4. ప్రాఙ్నన్నయ యుగం - భాషా సాహిత్యాలు

**యూనిట్-II ఇతిహాస యుగం – శివకవి యుగం**

5. నన్నయ మహాభారత రచన, నన్నయ కవితారీతులు
6. నన్నయ భారతాంధ్రీకరణ విధానం
7. శివకవి యుగం -నన్నెచోడుడు, మల్లికార్జున పండితారాధ్యుడు, పాల్కురికి సోమనాథుడు
8. మార్గ-దేశీ భేదాలు, దేశి కవితోద్యమం, పండిత త్రయం

**యూనిట్-III: కావ్య- పురాణయుగం**

9. తిక్కన మహాభారత రచన, తిక్కన కవితాశిల్పం
10. ఎఱ్ఱన భారతారణ్యపర్వ శేష రచన, ఎఱ్ఱన సూక్తి వైచిత్రి
11. శ్రీనాథుని కృతులు-సమీక్ష
12. పోతన - భాగవత రచన

**BOS Chairman**
**Dept. of Telugu**
**S.V. University**
**Tirupati.**

Scanned with OKEN Scanner

యూనిట్-IV: ప్రబంధయుగం

13. ప్రబంధ లక్షణాలు

14. అష్టదిగ్గజ కవులు –కృతులు – సమీక్ష

15. శ్రీకృష్ణ దేవరాయులు – ఆముక్త మాల్యద - ప్రబంధ లక్షణాలు - సమన్వయం

16. మనుచరిత్ర - ప్రబంధ లక్షణాలు - సమన్వయం

యూనిట్-V: దక్షిణాంధ్రయుగం

17. పద సాహిత్యం

18. యక్షగానాలు

19. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం

20. రఘునాథ నాయకుడు – కృతులు - సమీక్ష

<u>ఆధార గ్రంథాలు:</u>

1. మార్గ – దేశి – వడ్లమూడి గోపాల కృష్ణయ్య
2. ఆంధ్ర సాహిత్య చరిత్ర - ఆచార్య పింగళి లక్ష్మీకాంతం
3. ఆంధ్రవాఙ్మయ చరిత్రము - ఆచార్య దివాకర్ల వేంకటావధాని
4. సమగ్రాంధ్ర సాహిత్యం - ఆరుద్ర
5. తెలుగు సాహిత్య సమీక్ష (మొదటి సంపుటం) - ఆచార్య జి. నాగయ్య
6. చారిత్రక సామాజిక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి

<u>సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు</u>

1. వివిధ సాహిత్య చరిత్ర గ్రంథాల ఆధారంగా విద్యార్థులచేత పాఠ్యప్రణాళికపై సమీక్షా వ్యాసాలు రాయించడం.

2. తరగతిగదిలో ఒక్కొక్క విద్యార్థికి ప్రత్యేకాంశంగా ఒక ప్రత్యేక కవిని/రచయితను అంశంగా ఇచ్చి, అందులో ప్రాజెక్టు తయారు చేయించడం.

3. వివిధ కవుల/కావ్యాల కావ్యగుణాలను, రచనల్లోని సామాన్యాంశాలను తులనాత్మక పద్ధతిలోచర్చించడం. ఉదా: ఎఱ్ఱన, నాచన సోమనల కవితా తారతమ్య పరిశీలన.

4. సాహిత్య యుగ విభజనను చారిత్రక దృష్టితో పరిశీలింపజేయడం.

5. ఆయా కాలాల్లోని సామాజిక పరిస్థితుల ఆధారంగా కావ్యవస్తువుల్లో చోటుచేసుకొన్న మార్పులను నమోదు చేయించడం.

6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

<u>అభ్యసన ఫలితాలు</u>

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగువారి చరిత్రకు తెలుగు సాహిత్యచరిత్రకు ఉన్న సంబంధం తెలుసుకుంటారు. తెలుగు సాహిత్య క్రమపరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పొందడంతో పాటు తెలుగులో ఉన్న మౌఖిక, లిఖిత సాహిత్య రూపాలను గుర్తిస్తారు.

2. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేసుకోవడమే కాకుండా నన్నయ మహాభారత రచనా విధానం, నన్నయ కవితారీతులు, నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని అర్థం చేసుకుంటారు.

BOS Chairman
Dept. of Telugu
S.V. University
Tirupati.

Scanned with OKEN Scanner

3. తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుని సృజనాత్మక సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థులు సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పొందుతారు.

4. ప్రబంధ ప్రక్రియా లక్షణాలను, కావ్య రచనలో అష్టాదశ వర్ణనల ప్రాముఖ్యతను, పద్య నిర్మాణం పట్ల అభిరుచిని సొంతం చేసుకుంటారు.

5. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం, రఘునాథనాయకుని సాహిత్య పోషణతో పాటు ఆ యుగ సాహిత్యాన్ని పరిచయం చేయడం ద్వారా కావ్యాల పట్ల అభిరుచి పెరుగుతుంది.

<u>ప్రశ్నాపత్ర నమూనా</u>

అ – విభాగము 5x5=25 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి. ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు.

ఆ - విభాగము 5x10=50 మా.

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

BOS Chairman
Dept. of Telugu
S.V. University
Tirupati.

Scanned with OKEN Scanner